నీట్ పరీక్షా కేంద్రాల పరిశీలన

కవాడిగూడ, మార్చి 7 : త్వరలో జరగనున్న నీట్ పరీక్షకు సంబంధించి వివిధ కేంద్రాలను శుక్రవారం నీట్ అధికారుల బృందం పరిశీలించింది. ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలతో పాటు పలు పాఠశాలలను సందర్శించిన అధికారులు ఆయా పాఠశాలల్లోని తరగతి గదుల్లో గాలి, వెలుతురును పరిశీలించి, సౌకర్యాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ముషీరాబాద్ మండల తాసీల్దార్ రాణాప్రతాప్ సింగ్, నోడల్ అధికారి గంగాధర్, సికింద్రాబాద్ విద్యామండలి డిప్యూటీ ఈవో శ్రీధర్ తదితరులు స్కూల్స్‌ను పరిశీలించిన వారిలో ఉన్నారు.

భోలక్‌పూర్ బడీమసీదులో సామూహిక ప్రార్థనలు

కవాడిగూడ, మార్చి 7 : పవిత్ర రంజాన్ మాసం మొదటి శుక్రవారం ముస్లింలు మసీదుల్లో సామూహిక ప్రార్థనలు చేశారు. భోలక్‌పూర్ బడీమసీదులో వేలాది మంది ముస్లింలు ప్రార్థనల్లో పాల్గొన్నారు. చిన్నా పెద్దా తేడాలేకుండా ముస్లింలు అధిక సంఖ్యలో తరలిరావడంతో మసీదులన్నీ కిక్కిరిసిపోయాయి. ఐదువేలమందికి పైగా బడీమసీదులో ప్రార్థనలు చేసారని ముతవలీ నజీర్‌అలీ తెలిపారు.

చెక్కు అందజేత

ఎల్బీనగర్ : సీఎం సహాయనిధితో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని బొగ్గరపు దయానంద్ గుప్తా అన్నారు. భవానీనగర్ వాసి బీహురాజుకు మంజూరైన రూ. 3 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆయన శుక్రవారం అందజేశారు. పేదలకు సీఎం సహాయ నిధి ఒక వరంగా మారిందన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలి

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్
- పలుచోట్ల ఘనంగా మహిళా దినోత్సవం

బొల్లారం, మార్చి 7: మహిళలు ఆత్మగౌరవం, స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చుకోగలిగే స్థాయికి చేరుకుని స్త్రీ శక్తిని ప్రపంచానికి చాటుతున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ దినోత్సవానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్త్రీ లేనిదే మానవ మనుగడ లేదని, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం బోర్డు సిబ్బంది, మహిళలతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బోర్డు సీఈఓ మధుకర్‌నాయక్, జాయింట్ సీఈఓ పల్లవి, బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద, అధికారులు దేవేందర్, మహేందర్, పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, బోర్డు సీఈఓ మధుకర్‌నాయక్, జాయింట్ సీఈవో పల్లవి, కేక్ కట్ చేస్తున్న మహిళలు

చిక్కడపల్లి : క్రీడాపోటీల విజేతలతో కార్మికశాఖ నగర సంయుక్త కమిషనర్ సునీత

చిక్కడపల్లి : నగర గ్రంథాలయం కార్యదర్శి పద్మజ, మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉపేందర్ రెడ్డి తదితరులు

మహిళలు అన్ని రంగాల్లో రాణించడం శుభపరిణామం..

చిక్కడపల్లి : నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించడం శుభపరిణామం అని నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం చిక్కడపల్లిలోని నగర కేంద్ర గ్రంథాలయంలో మహిళా అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిని సన్మానించారు. నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పొట్లూరు పద్మజ, గ్రేడ్ వన్ లైబ్రేరియన్స్ చంద్రకళ, యాదమ్మ, సునీత అమరావతి, భాగ్యలక్ష్మి తదితర మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్మన్ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు చదువుకుని చైతన్యవంతులై ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో మరింత రాణించాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్ యాదవ్, అవినాశ్, రామ్మోహన్, సుఖేశ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బోయిగూడ నర్సింగ్ కళాశాలలో..

బన్సీలాల్‌పేట్ : న్యూ బోయిగూడలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. వర్కింగ్ ఉమెన్స్ కోఆర్డినేషన్ కమిటీ కోకన్వీనర్ ఎం. పద్మశ్రీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని మహిళలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. మహిళలు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారని, ఆరోగ్యం బాగుంటేనే కుటుంబానికి సేవలందించగలమని, ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సికింద్రాబాద్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొ. రేణుకాదేవి, ప్రొఫెసర్ రోజారాణి, సహాయ ప్రొఫెసర్ సత్యప్రియ, ఇతర అధ్యాపకులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యూ బోయిగూడలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.

చిక్కడపల్లి : భాగ్యనగర్ బ్యాంకర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో వేడుకల్లో మహిళలు

కార్మికశాఖ కార్యాలయంలో మహిళలకు క్రీడా పోటీలు

చిక్కడపల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కార్మిక శాఖ కార్యాలయంలో శుక్రవారం మహిళా అధికారులు, ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. నిత్యం పనుల్లో బిజీగా ఉండే మహిళా ఉద్యోగులు క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్మికశాఖ నగర సంయుక్త కమిషనర్ సునీత గెలుపొందిన మహిళా ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేడు ప్రతి రంగంలో పురుషులతో సమానంగా మహిళలు పోటీ పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌గౌడ్, అసిస్టెంట్ కమిషనర్ ప్రభావతి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భాగ్యనగర్ బ్యాంకర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో..

భాగ్యనగర్ బ్యాంకర్స్ గ్రూప్(భాగ్యనగర్ ఆల్ బ్యాంక్ అఫీషియల్స్ వెల్ఫేర్ (గ్రూప్) ఆధ్వర్యంలో శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో బీబీజీ వ్యవస్థాపకుడు టీఎస్‌వీ ప్రసాద్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, తులసి కృష్ణమూర్తి, బీబీజీ మహిళా చైర్‌పర్సన్ కెఎస్ సుఫల, కార్యదర్శి తులసి పద్మజ, కోశాధికారి ఎన్ రోహిణి, ఉపాధ్యక్షురాలు జేపీ అనూరాధ, వీఎస్ లక్ష్మి, సంయుక్త కమిషనర్ ఏ అరుణ, విజయలక్ష్మి, రేణుకాదేవి, ఎస్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

బన్సీలాల్‌పేట్ : వేడుకల్లో పాల్గొన్న న్యూ బోయిగూడ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అధ్యాపకులు

సమాజాభివృద్ధిలో మహిళల కృషి మరువలేనిది..

- టీజీపీఎస్‌సీ కార్యదర్శి జి. రవి

అమీర్‌పేట్ : వేడుకల్లో పాల్గొన్న కార్యదర్శి రవి, మహిళా ఉద్యోగులు

అమీర్‌పేట్, మార్చి 7 : సనత్‌నగర్‌లోని టీజీపీఎస్‌సీ ప్రధాన కార్యాలయ ఆవరణలో శుక్రవారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా టీజీపీఎస్‌సీ కార్యదర్శి జి. రవి పాల్గొని మాట్లాడుతూ.. మహిళలు కుటుంబ బాధ్యతలను నిర్వర్తించడంతోపాటు సమాజ అభ్యున్నతికి కృషి చేస్తున్నారని కొనియాడారు. దేశాభివృద్ధిలో వారి ప్రాముఖ్యతను వివరించారు. సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు పోతున్న మహిళల పోరాట స్ఫూర్తి ప్రశంసనీయమన్నారు. వేడుకల్లో టీజీపీఎస్‌సీ టెక్నికల్, సైంటిఫిక్, అడ్మినిస్ట్రేటివ్ అండ్ అకౌంట్స్ మహిళా ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో..

కవాడిగూడ : ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ముషీరాబాద్ విద్యామడలి డిప్యూటీ ఐఓఎస్ స్వరూపారాణి, ఉపాధ్యాయులు అనిత, పద్మావతి, జయలత,అలివేలు మంగను పాఠశాల ఉపాధ్యాయులు నరేందర్‌యాదవ్, శ్రీనివాస్, రతన్ సన్మానించారు.

ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన ఉపాధ్యాయులు

ఆశ కార్యకర్తల బాధ్యత ప్రభుత్వానిదే..

శంకర్ నేత్రాలయ ఆవరణలో బహుమతులతో ఆశ కార్యకర్తలు

అమీర్‌పేట్ మార్చి 7 : ఆశ కార్యకర్తల సమస్యల పరిష్కార బాధ్యత ప్రభుత్వానిదేనని బల్కంపేట శంకర నేత్రాలయ ట్రస్ట్ అధ్యక్షుడు, సరోజినీదేవి కంటి ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ రవీందర్ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సనత్ నగర్, బల్కంపేట్, ఎస్సార్ నగర్, బేగంపేట పరిసర ప్రాంతాల ఆశ కార్యకర్తలను శంకర్ నేత్రాలయ ఆవరణలో ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసినప్పుడే మహిళా ప్రగతికి బాటలు పడతాయన్నారు. కార్యక్రమంలో సనత్‌నగర్ కాలనీ అధ్యక్షుడు డాక్టర్ మల్లు ప్రసాద్, ప్రముఖ సామాజికవేత్త వెల్లంకి శారద తదితరులు పాల్గొన్నారు.

'కొత్త సంతకం' పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి తదితరులు

ముషీరాబాద్, మార్చి 7 : మానస ఆర్ట్ థియేటర్ ఆధ్వర్యంలో శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో 'కొత్త సంతకం' పుస్తకావిష్కరణ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి పాల్గొని ప్రముఖ రచయిత బుల్లిముంత వెంకట రమణరావు రచించిన కొత్త సంతకం పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బైసా దేవదాస్, నోరి రాజేశ్వరరావు, బండారుపల్లి రామచంద్ర రావు, లలిత వాణి, రఘుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

జన ఔషధ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీ

బొల్లారం, మార్చి 7: కంటోన్మెంట్ ఏడో వార్డు తిరుమలగిరిలో జన ఔషధి దివస్ ముగింపు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ ఈటల రాజేందర్ హాజరై మాట్లాడారు. పేద, మధ్యతరగతి ప్రజలు జన ఔషధి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో నిర్వాహకులు రమణారెడ్డి, లక్ష్మి, నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్, విజయ్‌భాస్కర్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

బేగంపేట్ మార్చి 7 : సికింద్రాబాద్ పాన్ బజార్‌లోని వేణుగోపాలస్వామి దేవాలయం పాలకమండలి నూతన కమిటీ సభ్యులు శుక్రవారం ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. దేవాలయ అధికారి శ్రీదేవి నూతన పాలకమండలి సభ్యులు లక్ష్మి, ఎల్లేశ్, అశోక్, బాబు, సదానంద్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్‌గా ఎల్లేశ్‌ను ఎన్నుకున్నట్టు ఆలయ అధికారులు తెలిపారు. అనంతరం ఎల్లేశ్ మాట్లాడుతూ.. దేవాలల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఏ బ్లాక్ అధ్యక్షుడు త్రికాల మనోజ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

సనత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ఫెయిర్

అమీర్‌పేట్ మార్చి 7 : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సనత్‌నగర్ ప్రభుత్వ పాఠశాల (ఓల్డ్ సనత్‌నగర్)లో శుక్రవారం విద్యార్థులు ఎగ్జిబిషన్ నిర్వహించారు. దాదాపు 50కిపైగా వివిధ రకాల నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మార్తతో పాటు ఉపాధ్యాయులు శ్రీనివాస్, జంగారెడ్డి, మల్లయ్య, జాన్సన్, సత్యం, ఆయేషా బేగం, ఫర్హాత్ బేగం, శ్యామల, నిర్మల పాల్గొన్నారు.

చర్చి ప్రతిష్టకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదు..

చిక్కడపల్లి, మార్చి 7: ప్రముఖ హెబ్రోను ప్రతిష్టకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెబ్రోను సొసైటీ అధికార ప్రతినిధి రాగి వీరాచారి అన్నారు. గోల్కొండ చౌరస్తాలోని హెబ్రోన్ చర్చి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చర్చి నిర్వహణలో సొసైటీ, ట్రస్టీలకు మధ్య విబేధాలకు స్వస్తి పలుకుతూ ఇరువర్గాలు కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడచుకోవాలని తెలిపారు. హెబ్రోను విషయంలో వస్తున్న అవాస్తవాలను ఆయన ఖండించారు. కొంతమంది తనపై 32 కేసులున్నాయని, అరెస్టు కాకుండా తప్పించుకొని తిరుగుతున్నానని అబద్ధ ప్రచారాలు చేస్తూ విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారని ఆయన పేర్కొన్నారు. బెదిరింపులకు భయపడేది లేదని, హెబ్రోను చర్చి ప్రతిష్టతకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో పలువురు చర్చి సభ్యులు, పాస్టర్లు పాల్గొన్నారు. అనంతరం థియోడర్ రెజినాల్డ్ మృతికి సంతాపం తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, మార్చి 7: టీఎస్ ఎస్ పీడీసీఎల్ ఆజామాబాద్ డివిజన్‌లో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఎన్ నగర్ 11కేవీ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు అశోక్ నగర్ నాలా, ఎల్ఎన్ నగర్, పుల్లయ్య బావి తదితర ప్రాంతాల్లో, గోల్కొండ ఎక్స్ రోడ్ ఫీడర్ పరిధిలో ఉదయం 11.30 నుంచి 12 గంటల వరకు శివాలయం టెంపుల్, కృష్ణ కాలనీ, ఏక్ మినార్ మసీదు ప్రాంతాల్లో, అయ్యప్ప టెంపుల్, ఈసీ కాలనీ 11 కేవీ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి 3 గంటల వరకు సాయిదత్త నర్సింగ్ హోమ్, ఎరుకల బస్తీ, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్, మల్లికార్జుననగర్, శివంరోడ్, అయ్యప్ప టెంపుల్, సాయిబాబానగర్, ఈ సేవ, బాగ్‌అంబర్ పేట్ పరిసర ప్రాంతాల్లో, ఫీవర్ హాస్పిటల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3.30 నుంచి 4 గంటల వరకు ఫీవర్ హాస్పిటల్, రాఘవేంద్ర స్వామి టెంపుల్, అంజయ్య క్వార్టర్స్, తెలంగాణ యువతి మండలి, బర్కత్‌పుర పెట్రోల్ పంపు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు.

రేపు గంగపుత్ర సర్వసభ్య సమావేశం

సికింద్రాబాద్, మార్చి 7: గంగపుత్ర సంక్షేమ సంఘం, వారాసిగూడ 29వ సర్వసభ్య సమావేశం ఈనెల 9న జెడ్ఎం ఫంక్షన్ హాల్‌లో(గంగపుత్ర సంక్షేమ సంఘం పక్కన) నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు చల్లూరి సంజీవ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

పుస్తె, మెట్టెలు అందజేత



సికింద్రాబాద్, మార్చి 7: సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శంకర్ దంపతులు నిరుపేద మున్నూరు కాపు యువతి వివాహానికి గాను శుక్రవారం పుస్తె,మెట్టెలు అందజేశారు. అనంతరం మున్నూరు కాపు నిరుపేదలను గుర్తించి వారికి చేయూతనందిస్తున్న హనుమంతరావును అభినందించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, మోహన్, సునీల్, రవికాంత్, చందు తదితరులు పాల్గొన్నారు.

అవకాశాల్లోనూ మహిళలు సమానత్వం అందిపుచ్చుకోవాలి

- ఎమ్మెల్సీ ఆచార్య కోదండరామ్

ముగింపు వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఆచార్య కోదండరామ్

కవాడిగూడ, మార్చి 7 : ఆకాశంలో.. అవనిలో సగమైన మహిళలు అవకాశాల్లోనూ సమానత్వాన్ని అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్సీ ఆచార్య కోదండరామ్ పిలుపునిచ్చారు. దోమలగూడలోని వ్యాయామ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కోదండరామ్ పాల్గొని మాట్లాడుతూ.. పోరాటాలు, త్యాగాల ఫలితమే ప్రస్తుతం మహిళలు అనుభవిస్తున్న హక్కులని పేర్కొన్నారు. మహిళలు లేనిదే చరిత్ర లేదని తమ కోసం పనిచేసిన సంఘ సంస్కర్తలను, సంస్థలను గుర్తుచేసుకోవాలన్నారు. సమానత్వం కోసం మహిళలు ఇంకా చాలా దూరం నడవాలన్నారు. పిల్లలకు సమానత్వ విలువలు అందించడంలో మహిళలు ప్రత్యేక కృషి చేయాలని అప్పుడే అణచివేత లేని సమాజం ఏర్పడుతుందన్నారు. మహిళా దినోత్సవాన్ని రెండురోజుల పాటు చైతన్యవంతంగా నిర్వహించిన గెజిటెడ్ అధికారుల సంఘాన్ని ఆయన అభినందించారు. క్రీడా సంస్కృతిక పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో టీజీఓ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, వ్యాయామ విద్యా కళాశాల డైరెక్టర్ రామ్‌రెడ్డి, టీజీఓ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సహ అధ్యక్షుడు శ్యామ్, ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ మల్లేశం, సహదేవ్, శ్రీనివాసమూర్తి, నవీనాజ్యోతి, సురేశ్, కార్యదర్శి హరికృష్ణ, పరమేశ్వర్‌రెడ్డి, హైదరాబాద్ నగర అధ్యక్షుడు గూడూరి వెంకట్, జిల్లా అధ్యక్షుడు కృష్ణాయాదవ్, టీజీవో మహిళా నేతలు డాక్టర్ దీపారెడ్డి, సుజాత, వనజారెడ్డి, సునీత, శిరీష, వివిధ జిల్లాల నుంచి మహిళా అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డుపై చెత్తకుండీని తొలగించండి..

గొల్ల పుల్లయ్యబావి చౌరస్తా వద్ద అధ్వానంగా చెత్తకుండీ, చెత్త డంప్

సికింద్రాబాద్, మార్చి7: రోడ్డుపై ఉన్న చెత్త కుండీని తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. బౌద్ధ నగర్ డివిజన్ పరిధిలో గొల్ల పుల్లయ్య బావి చౌరస్తా చెత్త డంపింగ్ యార్డ్‌గా మారింది. దాంతో స్థానికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని జీహెచ్ఎంసీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని, స్థానిక కార్పొరేటర్ దృష్టి సారించడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ చెత్తకుండీలో రోజూ చెత్తను తరలించాల్సిన పారిశుధ్య సిబ్బంది పట్టించుకోవడం లేదంటున్నారు. దాంతో స్థానికంగా దుర్వాసన వెదజల్లుతుందని, దోమల బెడద కూడా పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడే పాఠశాలలు అధికంగా ఉండటంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఇక్కడినుంచి వెళ్లాలంటే హడలి పోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, కార్పొరేటర్, పారిశుధ్య సిబ్బంది స్పందించి గొల్లపుల్లయ్య బావి చౌరస్తాలో ఉన్న చెత్తకుండీని తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

గాంధీ దవాఖానలో డీఎంఈ ఆకస్మిక పర్యటన

- పలు వార్డుల పరిశీలన
- దవాఖానలో సమస్యల్లేకుండా చూడాలని అధికారులకు ఆదేశం

గాంధీ దవాఖానలో పర్యటిస్తున్న డీఎంఈ డాక్టర్ నరేంద్రకుమార్

బన్సీలాల్ పేట్ మార్చి 7 : గాంధీ దవాఖానలో శుక్రవారం డీఎంఈ డాక్టర్ నరేంద్రకుమార్ ఆకస్మికంగా పర్యటించారు. క్యాజువాలిటీ, ఓపీ వార్డు, రేడియాలజీ తదితర డిపార్ట్‌మెంట్‌లను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణలో మురికి నీరు నిల్వ ఉండకుండా, పారిశుధ్య సమస్య, తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం డాక్టర్ల అటెండెన్స్‌ను బయోమెట్రిక్ పద్ధతిలో తీసుకుంటున్నామని, సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుందన్నారు. గాంధీలో ప్రస్తుతం ఐయూఐ పద్ధతిన సంతాన సాఫల్య కేంద్రం ద్వారా సేవలందిస్తున్నామన్నారు. ఇటీవల వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆకస్మిక తనిఖీలో విధులకు గైర్హాజరైన 27 మంది డాక్టర్లను గుర్తించామన్నారు.ముందస్తు సమాచారం ఇవ్వని 15 మంది డాక్టర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని తెలిపారు. గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.ఇందిరా, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి, ఆర్ఎంవోలు డా.శేషాద్రి, యోగేందర్, కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

పద్యాల పోటీల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ప్రతిభ

బొల్లారం, మార్చి 7: తిరుమలగిరి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం మండల స్థాయి పద్యాల పోటీలు నిర్వహించారు. పోటీల్లో బోయిన్‌పల్లి బాపూజీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని శ్రీవిద్య ఏడు నిమిషాల్లో 30 పద్యాలు చెప్పి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా డిప్యూటీ ఐఓఎస్ విష్ణువర్ధన్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆశీర్వాదం విద్యార్థినిని అభినందించారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి మండల, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాణిశ్రీ, పద్మావతి, సరిత, శోభారాణి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌లో ఈవీఎం గోడౌన్ల పరిశీలన

బండ్లగూడ, మార్చి 7: రాజేంద్రనగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి వివిధ పార్టీల నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. మూడు నెలలకు ఒకసారి జరిగే సాధారణ పరిశీలనలో ఈవీఎం గోడౌన్‌కు వేసిన సీళ్లను పరిశీలించారు.బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామగ్రిని భద్రపరిచిన తీరును ఆయన తనిఖీ చేశారు.

మెకానిక్ దుకాణంలో అగ్ని ప్రమాదం

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 7: ఓ మెకానిక్ షాప్‌లో మంటలు చెలరేగిన ఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం సిరాజ్ మైలార్‌దేవ్‌పల్లి దుర్గానగర్ ప్రాంతంలో ఓ మెకానిక్ షాప్‌ను నిర్వహిస్తున్నాడు. ఇక్కడ సర్వీసింగ్‌తో పాటు బైక్‌ల రిపేరింగ్‌లను నిర్వహిస్తుంటారు. గురువారం రాత్రి షాపును మూసేసి ఇంటికి వెళ్లిపోయాడు.

ఉదయం 7 గంటల సమయంలో దుకాణంలో నుంచి ఒక్కసారిగా మంటలు వస్తుండడంతో స్థానికులు గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కానీ అప్పటికే రెండు బైక్‌లు పూర్తిగా దగ్ధమయ్యాయి.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT: AT: KUSHAIGUDA

EP No. 9 OF 2018

Between:
Smt. Vijay Lakshmi Sharma, ...DHR
AND
Mrs. K.Krishnaveni & Ors ...JDRs
To,
M/s. Abode Projects India Limited,
Having its Office at Plot No. 917, Defence colony, Sainikpuri, Secunderabad-500094, Represented by its managing Director, Sri. M.M. Chandra Shekar

Whereas the above-named DHR has filed the above EP No.9 of 2018 on the file of ***Hon'ble Principal District Judge, Medchal Malkajgiri District at Kushaiguda*** against Mrs. K.Krishnaveni & Ors (including you the above-mentioned addressee who have been arrayed as JDR No.3) pursuant to the Judgment and Decree passed by ***Hon'ble Principal District Judge, Medchal Malkajgiri District at Kushaiguda*** on 08.02.2017 in OS No.397 of 2015.

The Honorable court has posted the matter to **11-03-2025** for your appearance before the Hon'ble Principal District Judge, Medchal Malkajgiri District at Kushaiguda. Kindly note that in the event of your non-appearance on the said next date of hearing, the matter will be proceeded with ex-parte.

(ISSUED UNDER THE ORDERS OF THE COURT)

B. VISHNU RAO, Advocate
3-6-369/A/18, SVSKL Mansion, Himayath Nagar, Street No. 1 Hyderabad-29.